వాయిస్ టుడే
జనగొంతుక - మనవెంతం
హైదరాబాద్
మంగళవారం, 12 సెప్టెంబరు, 2023

# పోరాటం ఆపేది లేదు?

## డబుల్ బెడ్ రూం మంజూరు విజయ రమణారావు ఆధ్వర్యంలో మహాధర్నా



**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్ 11(వాయిస్ టుడే):** డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మౌనం విడాలంటూ సుల్తానాబాద్ మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు డబుల్ బెడ్ రూమ్ ధర్నా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తుదారులతో కలిసి ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేయడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ పక్షాన సుల్తానాబాద్ మండలంలోని వివిధ గ్రామాల పేద ప్రజల నుండి స్వీకరించిన రెండు వేల ఐదు వందల పై చిలుకు దరఖాస్తులను అందించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింత కుంట విజయరమణ రావు కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు పాల్గొని మాట్లాడుతూ గత తొమ్మిది ఏళ్లుగా బీ ఆర్ ఎస్ ప్రభుత్వ ము హామీ ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎదురుచూసిన లబ్ధిదారుల ఆశలు ఫలించలేదు, బి ఆర్ ఎస్ పార్టీ గత ఎన్నికల హామీలలో డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు చేస్తామని చెప్పి పేదప్రజలను మోసం చేశారు,పెద్దపల్లి నియోజకవర్గంలోని సుల్తానాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర చేసిన నేపథ్యంలో చాలా మంది నిరుపేదలు ఇండ్లు లేక వారు పడుతున్న ఇబ్బందులు చూసి సుల్తానాబాద్ మండలంలోని ప్రతి ఒక్క ఊరు కి ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అవసరమో వారిని గుర్తించి దరఖాస్తుదారులతో కలిసి పద్మనాయక కళ్యాణ మండపం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద డబుల్ బెడ్రూమ్ అర్హులతో కలిసి టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు,రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఇళ్లు నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తామని దళిత గిరజనులకు ఆరు లక్షలతో పాటు ఇంటి నిర్మాణానికి స్థలం అందిస్తామని విజ్ఞన్న ప్రజలం దరికీ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిదులు, నాయకులు, డబల్ బెడ్ రూమ్ ల దరఖాస్తుదారులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్ 11(వాయిస్ టుడే):** రాబోయే ఎన్నికలను జిల్లాలో పారదర్శకంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి, జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, రెండవ ఓటరు జాబితా సవరణ పెండింగ్ దరఖాస్తులు, ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి, జనాభా ఓటర్ల నిష్పత్తి, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ టర్న్ అవుట్ పెంపుకు తీసుకోవాల్సిన చర్యలు, పోలింగ్ స్టేషన్ లొకేషన్స్, ఎపిక్ కార్డుల ప్రింటింగ్, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రెండవ ఓటరు జాబితా సవరణ లో భాగంగా వచ్చే దరఖాస్తులు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆఫ్ లైన్ దరఖాస్తులను ఆన్ లైన్ చేసి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు పంపి క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. పెండింగ్ ఉన్న దరఖాస్తుల ను ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా పరిశీలించా లని, ఎక్కువ పెండింగ్ ఉన్న పోలింగ్ కేంద్రాలపై ఈ.ఆర్.ఓచే ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దివ్యాంగుల పెన్షన్, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాల ఆధారంగా దివ్యాంగుల వివరాలు సేకరించి, అందులో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, దివ్యాంగుల ఓటరు వివరాలు మ్యాపింగ్ చేయాలని అన్నారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన, థర్డ్ జెండర్ లు, సెక్స్ వర్కర్లు ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఆగస్టు 31 వరకు మంజూరు చేసిన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు అందించేందుకు త్వరగా ముద్రణ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వీప్ ఆక్టివిటీస్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి విద్యా సంస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేసేందుకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ను వినియోగించుకుంటూ వారిచే ప్రత్యేకమైన కార్యక్రమాలను నిర్వహించి ఓటు ప్రాముఖ్యతపై వివరించాలని కలెక్టర్ అన్నారు. ఎన్నికల కమీషన్ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణ కోసం రూపొందించిన ప్రణాళికను మానిటరింగ్ చేస్తుందని, నిబంధన ప్రకారం పకడ్బందీగా ప్రణాళిక రూపొందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మధుమోహన్, వి.హనుమ నాయక్, స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు ప్రకాష్, తహశీల్దార్లు, ఈ సెక్షన్ పర్యవేక్షకులు, సంభందిత అధికారులు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**అశ్వాపురం, సెప్టెంబర్ 11: (వాయిస్ టుడే).** సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని ప్రారంభించిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోరం శ్రీలత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26,000, ఇవ్వాలని అన్నారు. పెన్షన్. ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ 10 లక్షలు, హెల్పర్స్ కు రూ 5 లక్షలు చెల్లించాలి అని , వేతనంలో సగం పెన్షన్ కు నిర్ణయించాలి అని అన్నారు. 60 సంవత్సరాలు నిండిన అంగన్వాడి ఉద్యోగులను వాలంటరీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం రూ 5 లక్షల చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు హంసవేణి, సాహితి, రమాదేవి, విజయలక్ష్మి, రాయల భారతి, కళావతి, సుశీల, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, సీఐటీయూసీ జిల్లా నాయకులు గద్దల శ్రీను, సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, రాయపూడి రాజేష్, దంతాల జగదీష్, మేలపుర సురేందర్ రెడ్డి, ఈనపల్లి పవన్ సాయి, దండి నాగేశ్వరరావు, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



## సినిమా వాయిస్

# తెలంగాణ నేపథ్య పీరియాడిక్ చిత్రం



రఘు, అనుశ్రీ జంటగా బియస్ఆర్ క్రియేషన్స్, రావుల క్రియేషన్స్, పాలిక్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న తాజా చిత్రం సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. పాలిక్ దర్శకత్వం వహిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత దామోదరప్రసాద్ క్లాప్‌నివ్వగా, ప్రసన్నకుమార్ కెమెరా స్విఛాన్ చేశారు. దర్శకుడు మాట్లాడుతూ '1960–80ల నడుమ తెలంగాణలో జరిగిన యథార్థ కథ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నాం. పీరియాడిక్ థ్రిల్లర్‌గా లవ్, సస్పెన్స్ అంశాలతో ఆకట్టుకుంటుంది' అన్నారు. వరంగల్, ములుగు, అరకు ప్రాంతాల్లో చిత్రీకరణ జరపడానికి సన్నాహాలు చేస్తున్నామని నిర్మాతలు తెలిపారు. బాహుబలి ప్రభాకర్, జీవ, సుమన్‌శెట్టి., సిద్ధి, మధుప్రియ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: వెంకట్, సంగీతం: జాన్ భూషన్, నిర్మాతలు: భోగి సుధాకర్, రావుల రమేష్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: పాలిక్.

# అందాల నైషధం



తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేసిన అనతికాలంలోనే అగ్ర కథానాయికల్లో ఒకరిగా చలామణీ అవుతున్నది మలయాళీ సోయగం సంయుక్తమీనన్. ప్రస్తుతం ఈ భామ కల్యాణ్‌రామ్ సరసన పీరియాడిక్ స్పైథ్రిల్లర్ 'డెవిల్'లో నటిస్తున్నది. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. సోమవారం సంయుక్తమీనన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సినిమాలోని ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఆమె సంప్రదాయ వస్త్రధారణలో వెలిగిపోతున్నది. పూలబుట్టని చేత పట్టుకొని దైవ దర్శనానికి వెళ్తూ ప్రశాంత వదనంతో కనిపిస్తున్నది. ఎవరికీ అంతుపట్టని ఓ రహస్యాన్ని ఛేదించే బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా కల్యాణ్‌రామ్ పాత్ర ఉత్కంఠను పంచుతుందని, కథానాయిక సంయుక్త మీనన్ నైషధ అనే సంప్రదాయ అమ్మాయి పాత్రలో కనిపిస్తుందని దర్శకుడు అభిషేక్ నామా తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్ ఎస్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాణ సంస్థ: అభిషేక్ పిక్చర్స్, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.

# కడలి మీద పోరు




ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిస్తున్న తాజా చిత్రం 'దేవర'. తీర ప్రాంతం నేపథ్యంలో జరిగే కథతో హై ఇంటెన్సిటీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్నది. ఈ సినిమాలో సముద్రం నేపథ్యంలో వచ్చే యాక్షన్ ఘట్టాలు ప్రధానాకర్షణగా నిలుస్తాయని చెబుతున్నారు. తాజా సమాచారం ప్రకారం వచ్చే వారం నుంచి సముద్రం బ్యాక్‌గ్రౌండ్‌లో వచ్చే భారీ యాక్షన్ ఎపిసోడ్‌కు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇందుకోసం పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ ఎపిసోడ్‌లో ఎన్టీఆర్, సైఫ్‌అలీఖాన్‌పై స్టంట్ డైరెక్టర్ పీటర్ హెయిన్స్ నేతృత్వంలో రొమాంచితమైన పోరాట ఘట్టాలను తెరకెక్కించబోతున్నారు. ఈ సీక్వెన్స్ సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని చెబుతున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై తెరకెక్కుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో విడుదలకానుంది.



# 'జవాన్'ను తట్టుకొని నిలబడింది

'మంచి కంటెంట్ ఉన్న సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారని 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' మరోమారు నిరూపించింది. 'జవాన్' సినిమాను తట్టుకొని స్ట్రాంగ్ కలెక్షన్స్‌తో ఈ సినిమా దూసుకెళ్తున్నది' అన్నారు అగ్ర నిర్మాత దిల్‌రాజు. అనుష్క, నవీన్ పొలిశెట్టి జంటగా ఇటీవల విడుదలైన 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' సినిమాను సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన అభినందించారు. దిల్‌రాజు మాట్లాడుతూ 'ఈ సినిమాలో నవీన్ పొలిశెట్టి ఆద్యంతం నవ్వించగా..అనుష్క భావోద్వేగభరితమైన పాత్రలో ఆకట్టుకుంది. అమెరికాలో వన్ మిలియన్ కలెక్షన్స్ మార్క్‌ను దాటింది. ఈ సినిమా కాన్సెప్ట్ అక్కడివాళ్లకు బాగా నచ్చింది. ప్రతీ ఒక్కరూ ఫీల్‌గుడ్ మూవీ చూశామనే అనుభూతికి లోనవుతున్నారు. ఇలాంటి గొప్ప చిత్రాలను మనమంతా ప్రోత్సహించాలి' అన్నారు. యూవీ క్రియేషన్స్ ప్రమోద్ మాట్లాడుతూ 'దిల్‌రాజుగారు తొలి నుంచి మమ్మల్ని ప్రోత్సహిస్తున్నారు. మాకు మార్గదర్శిలా నిలుస్తున్నారు. ఈ సినిమాకు అంతటా అద్భుతమైన స్పందన లభిస్తున్నది' అని చెప్పారు. విడుదలైన అన్ని కేంద్రాల్లో పాజిటివ్‌టాక్‌తో నడుస్తున్నదని చిత్ర దర్శకుడు మహేష్‌బాబు ఆనందం వ్యక్తం చేశారు.

# కోట బొమ్మాళి కథ



మలయాళంలో విజయవంతమైన 'నాయాట్టు' చిత్రం తెలుగులో 'కోట బొమ్మాళి' పేరుతో రీమేక్ అవుతున్నది. శ్రీకాంత్, వరలక్ష్మీ శరత్‌కుమార్, రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తేజ మార్ని దర్శకుడు. బన్నీ వాసు, విద్య కొప్పినీడి నిర్మాతలు. ఈ సినిమాలోని శ్రీకాకుళం జానపద శైలిలో సాగిన 'లింగి లింగి లింగిడి' అనే తొలి గీతాన్ని సోమవారం విడుదల చేశారు. రేలారే ఫేమ్ పి.రఘు సాహిత్యాన్ని అందించడంతో పాటు ఆలపించారు. రాహుల్ విజయ్, శివాని నృత్యం ఈ పాటకు ప్రధానాకర్షణగా నిలిచింది.